# రక్తహీనత లేని సమాజాన్ని నిర్మిద్దాం

- డాక్టర్ కమల్‌రోహిత్



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డాక్టర్ కమల్‌రోహిత్ ఇతర అధికారులు

**ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

అందరి సహకారంతో రక్తహీనత లేని సమాజాన్ని నిర్మిద్దాం అని డాక్టర్ కమల్‌రోహిత్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో నులి పురుగుల నివారణకు సంబంధించిన మందులను పలు శాఖల అధికారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కమల్‌రోహిత్ మాట్లాడుతూ... రక్తహీనత వల్ల పిల్లల్లో పెరుగుదల, బుద్ధిమాంద్యం, చురుకుదనం లేకపోవడం, జ్ఞాన పరిమితి, కడుపునొప్పి, భోజనం చేసిన వెంటనే మలవిసర్జనకు వెళ్లడం, చర్మ సంబంధ రోగాలు, బరువు తగ్గడం మొదలుగు ఆరోగ్య సమస్యలు ఏర ్పడతాయన్నారు. విద్యార్థులు, చిన్నారులు రక్తహీనతకు గురి కాకుండా విద్యార్థిదశ నుంచే నులిపురుగుల నివారణపై అవగాహన కలిగించాల న్నారు. ఇది అందరి బాధ్యతలా తీసుకుని రక్తహీతన లేని సమాజ నిర్మాణ లక్ష్యంగా పనిచేద్దాం అన్నారు. ఈ నెల 17 నుండి నులిపురుగుల నివారణ కార్యక్రమం ప్రారంభిస్తున్నామన్నారు. 1 నుండి 19 సంవత్సరాల పాఠశాల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. 10285 మంది విద్యార్థులను ఈ కార్యక్రమానికి ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. అనంతరం ఆయా శాఖల అధికారులకు అల్బెండజోల్ మందులను పంపిణీ చేశారు. ఎంఈఓ రమణ మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే నులిపురుగులను నివారించవచ్చునన్నారు. ఈ సమా వేశంలో ఎంపీడీఓ కార్యాలయ పర్యవేక్షకులు పూల రెడ్డెప్ప, ప్రదానో పాధ్యాయ, ఉపాధ్యాయులు గంగాద్రి, నారాయణస్వామి, జనార్ధన్‌రెడ్డి, రమేష్‌నాయక్ నిర్మలమ్మ, గోపినాథ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విజయ లక్ష్మితో పాటు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వరదబాధితుల సహాయార్థం విరాళాలు సేకరణ



విరాళాలు సేకరించేందుకు బయదేరిన నాయకులు

**ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

బుడమేరు ప్రవాహంలో సర్వం కల్పోయిన విజయవాడ ప్రజలను ఆదుకునేందుకు కొండకమర్లలో మావతావాదులు ముందుకు వచ్చారు. వరదబాధితులను అదుకునేందుకు 75 సంవత్సరాల వయసులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత 10 రోజులుగా ఇంటికి వెళ్లకుండా నిర్విరామంగా కృషి చేస్తున్న నేపథ్యంలో, మాజీ మం త్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ఆదేశాల మేరకు మేము సైతం వరదబాధితులకు అండగా అంటూ కొండకమర్ల పంచాయితీకి చెందిన పలువురు మానవతావాదులు గురువారం ముందుకు వచ్చి జోలే పట్టి వీధుల్లో తిరుగుతూ విరాళాలు సేకరిస్తున్నారు. ప్రజలు, వ్యాపారులు, అధికారులు ఉదారంగా విరాళాలు అందించి వరబాధితులకు అపన్న హస్తం అందించి విజయవాడ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలన్నారు. అంతకు ముందు తలపెట్టిన కార్యక్రమం శుభప్రదం కావాలని స్థానిక అభయాంజనేయస్వామి స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం కొండకమర్లకు చెందిన పాణిసా ్వమి రూ 5116, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి జెరిపిటి అంజినప్ప 50 కేజీల బియ్యం అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వరదబాధితులను ఆదుకునేందుకు నేడు, రేపు విరాళాలు సేకరించి సిఎం సహాయ నిధికి పంపుతున్నట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జయచంద్రారెడ్డి, బాలక్రిష్ణారెడ్డి, సంగాల శ్రీనివాసులు, శంకరప్ప, రవి, అంజినప్ప, వి శ్రీనివాసులు, సుధాకర్ నాయుడు, వినోద్ నాయుడు, ఈశ్వర్, చంద్రాయుడు, గంగాద్రి, చంద్ర, జనసేన కొండబోయిన సతీష్ పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరికి నివాళులు



నివాళులు అర్పిస్తున్న సిపియం నాయకులు

**ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

సిపియం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి(72) ఊపిరితిత్తుల సమస్యతో ఢిల్లీలోని ఎయిమ్స్ అసుపత్రిలో గురువారం తుదిశ్వాస విడిచారు. మండల కేంద్రంలో సిపిఎం సీనియర్ నాయకులు వివి రమణ, శ్రీరాములు, కుళ్లాయప్ప, నరసింహులు తదితరులు సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఒ పోరాట యోధున్ని కల్పోయిందని ఆ స్థానాన్ని ఎవరూ భర్తీచేయలేరని ఆయన జీవిత వృత్తాంతాన్ని ఈ సందర్భంగా సిపిఎం నాయకులు స్మరించుకున్నారు. అనంతరం లాల్ సలామ్ అంటూ ఉద్యమ వందనాలు సమర్పించారు.

# 80 శాతం సబ్సీడీతో ఉలవలు పంపిణీ



రైతులకు సబ్సీడీతో ఉలవలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**తలుపుల,సెప్టెంబర్12,ప్రభాతవార్త**

ప్రతా ్యమ్నాయంగా పంట వేసుకోవడానికి ప్రభుత్వం 80శాతం సబ్సీ డీతో ఉలవలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.గురువారం మండలకేంద్రంలోని2,3 సచివాలయాల యందు ఎంపిడిఓ కిరణ్‌కుమార్,ఏ,ఓ షాదాబ్ చేతు మీదుగా రైతులకు 10కేజీల ధర 80శాతం సబ్సీడీతో రైతులకు అందచేయడం జరిగింది.రైతులు 10కేజీల బ్యాగుకు 174రుపాయలు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు.మండల వ్యాప్తంగా అన్ని రైతుభరోసా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని,కాలసిన రైతులు తీసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు మండల కన్వీనర్ ముబారక్, బార్గవరెడ్డి, కార్యదర్శి జయచంద్ర, రఘునాథరెడ్డి, రాజారెడ్డి, రాంమోహన, రాదాక్రిష్ణ,ఆదిల్ గ్రామ వి,యస్,ఎ యాసిన్, వి,హెచ్,ఎ నిహారిక,రైతులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డిని కలిసిన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి

**నల్లచెరువు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**



మాజీ ముఖ్యమంత్రిని కలిసిన పాల ఎకరి డైరెక్టర్ దశరథ రామయ్య నాయుడు

నల్లచెరువు మండలం కదిరి నియోజకవర్గం వైయస్ఆర్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాజీ పాలయకరి డైరెక్టర్ ఏను గొండ దశరథ రామయ్య నాయుడు గురు వారం తాడేపల్లి కార్యాలయం నందు మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కదిరి నియోజకవర్గ సమస్యలపై చర్చించారు.

# ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ



రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న మండల తెదేపా కన్వీనర్ రాజశేఖర్

**నల్లచెరువు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

నల్లచెరువు మండల పరిధిలో గురువారం అల్లుగుండు గ్రామ సచివాలయం నందు వ్యవసాయ అధికారి ఏఓ భారతి ప్రత్యామ్నయ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెదేపా మండల కన్వీనర్ రాజశేఖర్ చేతుల మీదుగా రైతులకు ప్రత్యామ్నయ ఉలవలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజశేకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 2024సంవత్సరానికి గాను ప్రత్యామ్నయ ఉలవల విత్తనాలు 80%సబ్సీడితో రైతులకు ఉలవలు అందుబాటులో ఉన్నాయన్నారు. అర్హులైన ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన సదస్సు

**నల్లచెరువు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తున్న సిహెచ్‌ఓ రామచంద్రారెడ్డి

నల్లచెరువు మండల పరిధిలోని దేవిరెడ్డిపల్లి మోడల్ స్కూల్ నందు ఆరోగ్య సిబ్బంది పిహెచ్‌సి సిహెచ్‌ఓ రామచంద్రారెడ్డి తో పాటు సిబ్బందితో స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు విజిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిహెచ్‌సి సిహెచ్‌ఓ మాట్లాడుతూ స్కూల్లో హాస్టల్లో వంట చేసే నిర్వాహకులకులు గోర్లు కత్తిరించుకోవాలని, వంటగది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులు అల్బెండగల్ మాత్రలు తప్పకుండా తీసుకోవాలని తెలిపారు. స్కూల్ విద్యార్థులకు సీజనల్ వ్యాధులు డయేరియా వ్యాధులకు గురి కాకుండా హ్యాండ్ వాష్ చేసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని, దోమతెరలు వాడాలని, సాయంత్రం పూట డార్మెటరీలో కొంచెం వేపాకు పొగ వేసుకోవాలని, వేడివేడి అన్నం తినాలని సూచించారు. ఏవైనా జ్వరాలు గానీ, విరోచనాలు గానీ వచ్చినచో వెంటనే పిహెచ్‌సికి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి హరిత, ఎఎన్‌ఎం భాగ్యమ్మ, హెల్త్ అసిస్టెంట్లు సూర్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆశా కార్యకర్తలు ప్రభావతి పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతం కోసమే సభ్యత్వ నమోదు

- బిజెపి మండల కన్వీనర్ సోముల ప్రకాష్



మల్లేపల్లిలో సభ్యత్వ నమోదు నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**ముదిగుబ్బ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో బిజెపిని బలోపేతం చేయడానికి మండలంలోని అన్ని గ్రామాల్లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు బిజెపి మండల కన్వీనర్ సోముల ప్రకాష్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా గురువారం మండలంలోని మారుమూల గ్రామాల్లో సైతం బిజెపి నాయకులు, కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సోముల ప్రకాష్ మాట్లాడుతూ మంత్రి సత్యకుమార్‌యాదవ్ ఆదేశాల మేరకు ధర్మవరం నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ముదిగుబ్బ మండలంలో కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. దేశంలో ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పటిష్టంగా చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మండలంలోని మల్లేపల్లి, తిరగారిపల్లి, ఆకుతోటపల్లి గ్రామాల్లో పర్యటించారు.

దేశ వ్యాప్తంగా మారుమూల గ్రామాల్లో సైతం బిజెపి పార్టీని పటిష్టపర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన తెలిపారు. ఇప్పటికే అనుకున్నదాని కంటే ఎక్కువ శాతం సభ్యత్వాలు చేపట్టినట్లు సోముల ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వెంకటేష్, అనీఫ్, సంజీవరెడ్డి, నాగభూషణ, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాల పోరాట యోధున్ని కోల్పోయాం

- సిపిఐ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్

**కదిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

ప్రజా ఉద్యమాల పోరాట యోధున్ని కోల్పోయామని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వేమ యాద్ మాట్లాడుతూ.. సిపిఐఎం ప్రధానకార్యదర్శి సీతారామ్ ఏచూరీ అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచి మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. సీతాం ఏచూరి ఆర్థిక, సామాజిక కార్యకర్తగా 1992 నుంచి పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యునిగా 2005 నుంచి 2017 వరకు రాజ్య సభ సభ్యులుగా ఎన్నో సేవలు అందించారని ఆయన లేని లోటు పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన మృతికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.



సిపిఐ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్

# ఆలూరుకోన శ్రీరంగనాథస్వామి హుండీ లెక్కింపు



హుండీ మొత్తాన్ని లెక్కిస్తున్న దృశ్యం

**తాడిపత్రిరూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామి ఆలయానికి సంబంధించిన 12 నెలల హుండీని గురువారం దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వన్నూరుస్వామి, ఆలయ ఇఒ సుబ్రమణ్యం పర్యవేక్షణలో లెక్కించారు. భక్తులు స్వామివారికి కానుకల రూపంలో సమర్పించిన హుండీని లెక్కించగా మొత్తం 27,24,184 రూపాయల ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమంలో ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, అర్చకులు, ఆలూరు గ్రామ ప్రజలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కుష్టువ్యాధిపై విద్యార్థులకు అవగాహన



పాల్గొన్న విద్యార్థులు

కుష్టువ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**యాడికి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కుష్టువ్యాధిపై అధికారి రామచంద్ర అవగాహన కల్పించారు. చర్మంపై స్పర్శలేని మచ్చలు, మందమైన మెరిసే జిడ్డుగల చర్మం, అరచేతులు, అరికాళ్లలో స్పర్శ లేకపోవడం, కనుబొమ్మలు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, చేతివేళ్లు కాలు వేళ్లు వంకర తిరిగి అంగవైకల్యం రావడం, ఇలాంటి లక్షణాలు వుంటే మల్టీ డ్రగ్ థెరపీ ద్వారా అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి పారా మెడికల్ ఆఫీసర్ రామచంద్ర, సూపర్‌వైజర్ రాంప్రసాద్‌గౌడ్, ఎఎన్ఎం మరియమ్మ, ఎంఎల్‌హెచ్‌పి నబిహా, ఆశా కార్య కర్తలు, ప్రధానోపాధ్యాయులు నాగన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విష్ణుభగవాన్ ఆసియా టాలెంట్ అవార్డుకు ఎంపిక

**యాడికి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**




విష్ణుభగవాన్‌కు అందచేసిన ప్రశంసాపత్రం

యాడికి మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న విష్ణుభగవాన్ మరోవైపు పురాతన నాణేలు సేకరించడంలో సిద్ధహస్తుడు. దాదాపు 5 వేలకు పైగా నాణేలు సేకరించినందుకు గాను మలేషియాకు చెందిన ఈవెంట్ డైరెక్టర్ థామస్‌ఇస్సాక్ విష్ణుభగవాన్‌ను ఆసియా టాలెంటెడ్ అవార్డుకు ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ అవార్డు అందుకున్న విష్ణుభగవాన్ రికార్డు నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు.

# మండల స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం



పోటీలో పాల్గొన్న విద్యార్థులు

**యల్లనూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి క్రీడాపోటీలను గురువారం ప్రారంభించారు. ఈ పోటీలను మండలంలోని చిలమకూరు ఆదర్శ పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఇందులో భాగంగా అండర్-14, అండర్-17 విభాగాల్లోని బాలబాలికలకు ఈ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌జిఎఫ్‌ఐ క్రీడా పోటీలైన కబడ్డీ, ఖోఖో, యోగ, చెస్, బ్యాడ్మింటన్, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారిని మండల ఎంఇఒ-1 చంద్రశేఖర్, ఎంఇఒ-2 పరమేశ్వర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు మహేష్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తూ అభినందనలు తెలిపారు.

# సీతారాంఏచూరి మృతి పార్టీకి తీరనిలోటు



సీతారాంఏచూరి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**పుట్లూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

సిపిఎం పార్టీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాంఏచూరి మృతి పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ మండల నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని కడవకల్లు గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సూరి, రైతు సంఘం మండల కార్యదర్శి వెంకట్‌చౌదరి, నాయకులు పెద్దయ్య, టి.పెద్దయ్య, నాగభూషణం, భాస్కర్‌రెడ్డి, పుల్లయ్య, నరేంద్ర, మల్లేశ్వరి, అంజనమ్మ, దేవి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో వైద్యశిబిరం ఏర్పాటు



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**అమరాపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

మండలంలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో వారం రోజులుగా విద్యార్థులకు జ్వరాలు వస్తుండడంతో రెండు రోజులుగా ప్రత్యేక వైద్యశిబిరాన్ని సత్యసాయి జిల్లా డిసిఒ మురళీకృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్లు మనోహర్‌నాయక్, డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్ భార్గవ్‌లు 487 మందికి ప్రత్యేక వైద్యపరీక్షలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్యశిబిరం నిర్వహించి జ్వరం, దగ్గు, జలుబుతో బాధపడుతున్న విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, వంటగది, తాగునీటి ట్యాంకులను ఇతర సౌకర్యాలపై డిసిఒ, అధికారులు పరిశీలించి పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. అదేవిధంగా పలు సమస్యలపై ఆరా తీశారు. గురుకుల పాఠశాలలోని దాదాపు వంద మందికి జ్వరాలు వచ్చినట్లు జిల్లా కలెక్టర్‌కు తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో డిసిఒ మురళీకృష్ణ, ఎంఇఒ రాఘవయ్యలు పాఠశాలను సందర్శించారు. ఇది అవాస్తవమని కేవలం 30 మంది విద్యార్థులకు మాత్రమే సాధారణ జ్వరాలు రావడంతో తల్లిదండ్రుల విన్నపం మేరకు వారి ఇంటికి పంపామని ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. కొందరు తల్లిదండ్రులు వినాయకుని ఉత్సవాల కోసం ఇంటికి తీసుకెళ్లినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ రాఘవయ్య, అధికారులు రాజేష్, షెక్షావలి, ప్రిన్సిపాల్ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని విద్యార్థిని ఆత్మహత్య

**పుట్లూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



మృతి చెందిన పావని

మండలంలోని గాండ్లపాడు గ్రామానికి చెందిన జూటూరు పావని (19) అనే విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ హేమాద్రి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు గాండ్లపాడు గ్రామానికి చెందిన రామాంజనేయులురెడ్డి కుమార్తె జూటూరు పావని కోయంబత్తూరులోని సిఎంఎస్ కళాశాలలో బిటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతోందన్నారు. అయితే పావని చదువుపై ఆసక్తి చూపించకపోవడంతో చదువు మానేస్తానని తరుచూ ఇంటిలోని వారికి చెప్పేదన్నారు. వినాయకచవితి పండుగ సందర్భంగా ఇంటికి వచ్చిన పావని మస్థాపానికి గురై భోజనం చేసిన తరువాత అందరూ పడుకున్న తరువాత ఇంటిలోని స్టోర్‌రూమ్‌లో కంబికి చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందన్నారు. ఉదయం గమనించిన రామాంజినేయులురెడ్డి పోలీసులకు సమాచారం అందించాడు. పావనికి చదువుకోవడం ఇష్టం లేకనే ఆత్మహత్యకు పాల్పడిందన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**యాడికి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పచ్చారుమేకలపల్లి గ్రామానికి చెందిన లోకేష్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తన తండ్రి వెంకటరాముడు 5వ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి, విక్రమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకేష్ కుటుంబసభ్యులతో పాటు వృద్ధులు పాల్గొన్నారు.

# ధర్మవరం విద్యార్థులకు మహావందన సర్టిఫికెట్లు పంపిణీ



సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

**ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

పట్టణంలోని ఎన్జీఓ హోంలో తెలుగు రెండు రాష్ట్రాల్లో మహా న్యూస్ చేపట్టిన హర్గర్ స్థిరంగ్ మహా వందనం కార్యక్రమం యొక్క సర్టిఫికెట్లను నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జ్ హరీష్‌కుమార్, జింకా రామాంజినేయులు వన్‌టౌన్ సిఐ నాగేంద్ర ప్రసాద్ చేతులు మీదుగా అందజేశారు. అనంతరం హరీష్‌కుమార్ మాట్లాడుతూ.. మహాన్యూస్ చేపట్టిన ఈ కార్యక్రమం అందరికీ స్ఫూర్తినిస్తుందని తెలిపారు. ఆగస్టు 15 యొక్క కార్యక్రమాలను ధర్మవరం నియోజకవర్గంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు పాల్గొని తన సత్తా చాటడం జరిగిందని తెలిపారు. విద్యార్థులలో దేశ భక్తి పెంపొందించే విధంగా స్వాతంత్ర సమరయోధుల పోరాటం గూర్చి విద్యార్థుల్లో అవగాహనతోపాటు ఇటువంటి పోటీలు నిర్వహించి బహుమతులతోపాటు ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్ అందజేయడం నాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. మహా న్యూస్ సిఎండి మారెళ్ల వంశీని వారు అభినందించారు. మహా వందనం మంచి కార్యక్రమని విద్యార్థులలో దేశ భక్తి పెంపొందించే విధంగా వినూత్నంగా చేపట్టిన మహా న్యూస్ యాజమాన్యానికి కృతజ్ఞతలను తెలియజేశారు. 70 మంది విద్యార్థులకు ఎంఈఓ రాజేశ్వరిదేవితోపాటు బిజెపి ఇన్‌చార్జ్ తదితరులు బహుమతులు, సర్టిఫికెట్లను పంపినీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జింకా రామాంజినేయులు, కొత్తకోట రవీంద్రారెడ్డి, జింక చంద్రశేఖర్, సాకె ఓబులేసు, రిటైర్డ్ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఏకుల చలపతి, ధర్మవరం కాకతీయ విద్యానికేతన్, వంశీ కృష్ణ, నోబుల్ స్కూల్, యశోద కాన్వెంట్ స్కూల్, గాయత్రి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, బిఎస్ఆర్ మున్సిపల్ హై స్కూల్, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, శ్రీ గణేష్ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 12-09-2024 PM 10:26 Page 1



## సీజనల్ వ్యాధులపై, ఇంటింటి సర్వే.. డాక్టర్ ప్రశాంత్

చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త


అవగాహన కల్పిస్తున్న వైద్యులు, వైద్య సిబ్బంది

సీజనల్ వ్యాధులపై చెన్నేకొత్తపల్లి మండలంలోని ముష్టికోవెల గ్రామంలో రెండవ రోజైన గురువారం ఎన్ ఎస్ గేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు. మంగళశారం వినాయక నిమజ్జనం సందర్భంగా స్థానిక భక్తులు వినాయకుడి మండపం వద్ద తయారు చేసిన ప్రసాదాన్ని తిని దాదాపు 50 మంది దాకా తీవ్ర అస్వస్థతకు గురై సికెపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు వైద్య సేవలు అందించడంతో వారికి వాతులు, విరేచనాలు తగ్గిన విషయం అందరికీ తెలిసిందే. దీంతో డిఎం అండ్ హెచ్ఓప్రత్యేక చొరవ తీసుకొని ఎన్ఎస్ గేట్ ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందిని ముష్టికోవెల తరలించి ఇంటింటి సర్వే నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో డాక్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో మెడికల్ టీం ముష్టికోవెల గ్రామానికి వెళ్లిరెండు రోజులపాటు ఇంటింటా సర్వేనిర్వహించి, మీ ఇంటిలో వాంతులు, విరేచనాలు అవుతున్నాయా అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర భంగా డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతి ఒక్కరు కాంచి వడపోసిన నీటిని తాగాలని, ప్రజలకు సూచించారు. ఎక్కడైనా నీటి నిల్వలు ఉంటే వాటిని తొలగించుకోవాలని, చుట్టుపక్కల పేడ దిబ్బలు, చెత్త దిబ్బలు, వేయకుండా జాగ్రత్త పడాలన్నారు. ఎక్కువ రోజులు నిల్వ ఉంచిన నీటిని తాగకూడదన్నారు. గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్హెచ్పి భార్గవి, హెల్త్ అసిస్టెంట్ వెంకటేష్, ఏఎన్ఎం కుమారి, ఆశావర్కర్లు నాగరత్నమ్మ, గీతాంజలి, చంద్రమ్మ, కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మహా కార్యక్రమం

రామగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త


అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

రామగిరి మండలం బిజిఎం కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మహా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు హాజరయ్యారు. పిల్లల కోసం రక్త హీనత శిభిరం యుక్త వయస్సులో ఉన్న బాలికలకు రక్తహీనత శిభిరం 14-18 సంవత్సరాల పునరుత్పాదక వయస్సులో పునరుత్పత్తి వయస్సులో ఉన్న మహిళలకు రక్తహీనత శిభిరం రక్త హీనత పరిష్కరించడానికి ఆయుష్ పాత్రపై వెబినార్ నిర్వహించారు. కాంప్లిమెంటరీ ఫీడింగ్పై కార్యచరణ శిభిరం, కాంప్లిమెంటరీ ఫీడింగ్లో ఆహార వైవిద్యం కోసం అవగాహన స్థానిక ఆహార పదార్థాల ద్వారా కాంప్లిమెంటరీ ఫుడ్ వంటకాలను వండడంపై ప్రదర్శన తల్లిపాల ప్రాముఖ్యతపై కార్యచరణ శిభిరం సకాలంలో ప్రారంభించడం వరకు ప్రత్యేకమైన కార్యక్రమం కొనసాగింది.

## డివైఈఓ పాఠశాల తనిఖీ


తనిఖీ చేస్తున్న డివైఈఓ

అగళి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

పెనుకొండ డివైఈఓ రంగస్వామి ఇరిగేపల్లి ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేయడంతోపాటు యాన్యువల్ ఇన్స్పెక్షన్ చేశారు. స్కూల్ ఎలా జరుగుతోంది, స్టూడెంట్స్ వివరాలు, హాజరు పట్టీలు, నోట్ బుక్స్, స్కూల్ రికార్డులు, ల్యాబ్, లైబ్రేరీ, వీటన్నింటికీ సంబంధించిన వివరాలను హెచ్ఎం రవీంద్రకుమార్ నుంచి సేకరించారు. మార్కుల రికార్డులు విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టీలను పరిశీలించారు.

## రాయితీ ఉలువల విత్తనాల కోసం దరఖాస్తు చేసుకోండి

అగళి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త


ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం అర్హులైన రైతులకు ప్రభుత్వం అందిస్తున్న 80 శాతం సబ్సిడితో కూడిన ఉలవల పంపిణీకి రైతులు ఆయా రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ తెలిపారు. ముఖ్యంగా దుక్కిదున్ని, పంటలు సాగు చేయలేకపోయిన రైతులకు 10 కెజిల ఉలవలు, పూర్తి ధర 870 కాగా, 100 శాతం రాయితీతోను, 696 రూపాయలు పోను రైతులు కేవలం 174 రూపాయలు నగదును ముందుగానే చెల్లించి రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా వ్యవసాయ అధికారి తె లిపారు. రిజిస్ట్రేషన్ చేసుకుని విత్తనాలు తీసుకునే వారు తప్పకుండా దు:ఖి దున్నిన పొలాల్లో పంటలు వేయాలని తెలిపారు.

## ఉత్తమ టీచర్ రాధకు అయ్యవారుల అభినందనలు

### - ఉత్తమ అవార్డు గ్రహీత తాడిమర్రి రాధను సన్మానించిన గోరంట్ల మండల ఉపాధ్యాయులు

గోరంట్ల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన కోరేవాండ్లపల్లి పాఠశాల ఉపాధ్యాయురాలు తాడిమర్రి రాధను గురువారం తోటి ఉపాధ్యాయులు గురువారం ఘనంగా సన్మానించారు. పట్టణంలోని ఎంఆర్సి కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సన్మానకార్యక్రమానికి మండల ఎంఇఒలు జాన్రెడ్డప్ప, గోపాల్లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘం నేతలు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఎంతో విలువైందని అలాంటి సందర్బంలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక కావడం ఒక అదృష్టమన్నారు. అవార్డు గ్రహీత రాధ తన విధి నిర్వహణలో ఎంతో క్రమశిక్షణగా విద్యాభివృద్ధికి కృషి చేయడం ఇందుకు నిదర్శనమని కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులు రాధ, భర్త నాగరాజులను శాలువాలు, పూలమాలలతో సత్కరించి మెమొంటో అందచేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్స్టోర్ నంజుండ, దామోదర్రెడ్డి, అశోక్, సుధాకర్రెడ్డి, సురేష్, బండా కృష్ణమూర్తి, ఆదినారాయణ, ఈశ్వరమ్మ, చాంద్బాష, సూర్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న మండల ఉపాధ్యాయులు

## నవగ్రహ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ


నవగ్రహ పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ

మడకశిర సెప్టంబర్ 12 ప్రభాతవార్త;

మండల పరిధిలోని బేగార్లపల్లి రవి స్వగృహంలో నిర్వహించిన గణపతి, నవగ్రహపూజలలో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు పాల్గొన్నారు. మడకశిర నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ బేగార్లపల్లి రవి నివాసంలో గురువారం నిర్వహించిన గణపతి, నవగ్రహ పూజలలో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తిలు పాల్గొని పూజలను నిర్వహించారు. అనంతరం బేగార్లపల్లి రవికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, సుబ్బారెడ్డి, నరసింహరాజు, కన్వీనర్లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలి

### - సమీక్షా సమావేశంలో డివిజినల్ డెవలప్మెంట్ ఆఫీసర్ వి.శంకర్

ఉరవకొండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డివిజినల్ డెవలప్మెంట్ ఆఫీసర్ వి.శంకర్. చిత్రంలో ఎంపీడీఓ జి.ఎస్.రామచంద్ర ఉన్నారు

సచివాలయం ఉద్యోగులందరూ తప్పక సమయ పాలన పాటించి ప్రజలకు సచివాలయాల్లో అందుబాటులో ఉండాలని డివిజినల్ డెవలప్మెంట్ ఆఫీసర్ వి.శంకర్ స్పష్టం చేశారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీఓ జి.ఎస్. రామచంద్ర అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సచివాలయాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీసిన డివిజినల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, అభివద్ధి కార్యక్రమాలపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.


హాజరైన సచివాలయ ఉద్యోగులు

## సీతారాం ఏచూరి సేవలు అజరామరం

### - చిత్రపటానికి నివాళులర్పించి సీపీఎం నాయకులు

ఉరవకొండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త


సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

సీపీఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అందించిన సేవలు అజరామరమని ఆ పార్టీ మండల కార్యదర్శి మధుసూదన్ అన్నారు. శ్వాసకోస, ఇతర ఆరోగ్య సమస్యలతో ఢిల్లీలోని ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సులో చికిత్స పొందుతూ గురువారం సీతారం ఏచూరి తుదిశ్వాస విడిచారని తెలియగానే మండల పరిధిలోని మోపిడి గ్రామంలో సీపీఎం మండలశాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్బంగా మధుసూదన్ మాట్లాడుతూ 1952 ఆగస్టు 12న చెన్నైలో జన్మించిన సీతారాం ఏచూరి 1974లో ఎస్ఎఫ్ఐలో చేరారని, 1075లో సీపీఎం ప్రాథమిక సభ్యత్వం తీసుకొని 1985లో కేంద్ర కమిటీలో 1988లో కేంద్ర కార్యవర్గంలో సభ్యునిగా ఎన్నికయ్యారన్నారు. 1999లో పోలిట్ బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యాని తెలిపారు. 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారని ఆయన లేనిలోటు పార్టీకు, దేశానికి పూడ్చలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళి, వీరాంజినేయులు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ స్కూల్ గేమ్స్లో చిన్నహోతూరు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ప్రతిభ

### - అండర్-14, 17 ఖోఖో, పరుగు పందెల్లో జయకేతనం

ఉరవకొండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త


పరుగు పందెల్లో మొదటి ద్వితీయ స్థానాల్లో నిలిచిన క్రీడాకారులు

వజ్రకరూరు మండల కేంద్రంలో జరిగిన ఏపీ స్కూల్ గేమ్స్ మండల స్థాయి క్రీడాపోటీల్లో చిన్నహోతూరు జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు అండర్-14, 17 ఖోఖో, పరుగు పందెం పోటీల్లో విజయకేతనం ఎగురవేశారని పీడీ [illegible] గురువారం తెలిపారు. అండర్-14, 17 ఖోఖో బాలుర విభాగంలో రెండు జట్లు ప్రథమ స్థానంలో నిలిచాయన్నారు. స్పోర్ట్స్లో 100 మీటర్ల పరుగు పందెంలో మల్లికార్జున ప్రథమ స్థానంలో, ధనుష్ ద్వితీయ స్థానంలో ధనుష్, 200 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానంలో ధనుష్, 400 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానంలో మల్లికార్జున, ద్వితీయ స్థానంలో జ్యోతిరామ్ నిలిచారన్నారు. జ్యోతిరామ్ లాంగ్ జంప్లో తృతీయ స్థానం, షాట్పుట్లో ద్వితీయ స్థానంలో నిలిచాడని పీడీ వివరించారు.

## సీతారాం ఏచూరి మృతిపట్ల సీపిఎం నాయకుల సంతాపం

కనగానపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతిపట్ల సిపిఎం మండల కార్యదర్శి కదిరప్ప సంతాపం వ్యక్తం చేశారు. కదిరప్ప మాట్లాడుతూ.. సీతారం ఏచూరి సిపిఎం పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు.

## నిర్లక్ష్యం వహిస్తే ఎఫ్పీ షాపు డీలర్, ఎండీయూ ఆపరేటర్లపై క్రిమినల్ చర్యలు

### - విలేఖరులతో ఉరవకొండ తహశీల్దార్ ఎస్.మహబూబ్బాషా

ఉరవకొండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త


విలేఖరులతో మాట్లాడుతున్న తహశీల్దార్ ఎస్.మహబూబ్బాషా

రేషన్కార్డు లబ్దిదారులకు నిత్యవసర వస్తువుల పంపిణీలో నిర్లక్ష్యం వహించే ఎఫ్పీ షాపు డీలర్, ఎండీయూ ఆపరేటర్లపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహశీల్దార్ ఎస్.మహబూబ్బాషా తెలిపారు. గురువారం స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఎఫ్పీ షాపుల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసరాలను ప్రతికార్డుదారునికి అందించడమే తమ ఉద్దేశమన్నారు. ఉరవకొండ పట్టణంలోని ఎఫ్పీ షాపు నంబర్:19 డీలర్ పి.అరుణ భర్త పి.రవిశంకర్ ఎఫ్పీ షాపును తనిఖీ చేయగా 27.59 క్వింటాళ్ల బియ్యం తక్కువగా ఉండటంతో నిత్యవసరాల పంపిణీ చట్టంలోని సెక్షన్ 6ఎ ప్రకారం కేసు నమోదు చేశామన్నారు. బియ్యంను రికవరీ చేయడానికిగాను స్థానిక పోలీస్ స్టేషన్లో డీలర్పై ఎఫ్ఐఆర్ నమోదు చేయించడం జరిగిందన్నారు. నిత్యవసరాల పంపిణీ విషయంలో ఎవరినీ ఉపేక్షించమని ఎఫ్పీ షాపు డీలర్, ఎండీయూ ఆపరేటర్ బాధ్యతగా తమ విధులు నిర్వహించాలని లేనిపక్షంలో క్రిమినల్ చర్యలు తప్పవని తహశీల్దార్ స్పష్టం చేశారు.

## ఇంద్రావతిలో అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం

### - భారీ ఎత్తున బాణాసంచా పేల్చి యువకుల నృత్యాలు

ఉరవకొండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త


వినాయకుడి విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ఇంద్రావతి గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. వినాయక విగ్రహాన్ని ట్రాక్టర్లో కొలువుదీరి చ మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ దారి పొడవునా పెద్దఎత్తున బాణా సంచా పేల్చుతూ, డీజే సంగీతం మధ్య నృత్యాలు చేస్తూ గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. చిన్న, పెద్ద అన్న తేడా లేకుండా అందరూ నిమజ్జనోత్సవంలో పాల్గొని జై బోలో గణేష్ మహరాజ్కీ జై అంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం గ్రామ సమీపంలోని హంద్రీనీవా కాలువలో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం గావించారు. అంతకు ముందు గ్రామంలో అన్నదాన కార్యక్రమం కొనసాగింది.

## ఘనంగా వినాయక నిమజ్జనం

గుడిబండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త


వినాయకుడిని ఊరేగిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని చిగతుర్పి గ్రామంలోని దళిత కాలనీలో ప్రతిష్టించిన వినాయకుడి నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామంలోని దళిత యువకులు వినాయకుడి విగ్రహాన్ని గ్రామ వీధులలో ఊరేగించి చిగతుర్పి గ్రామ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మంజునాథ్, దేవరాజు, నాగరాజు, దళిత యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 15లోగా ఈ-పంట నమోదు, ఈకేవైసీ పూర్తీ చేయండి

### - ఆర్ఎస్కే సిబ్బందికు సూచించిన ఏవో జి.శుభకర్

ఉరవకొండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త


మహిళా రైతుతో ఈకేవైసీను పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి జి.శుభకర్

ఈనెల 15లోగా ఈ-పంట నమోదు, ఈకేవైసీ పూర్తీ చేయాలని మండల వ్యవసాయ అధికారి జి.శుభకర్ సూచించారు. గురువారం ఆయన మండల పరిధిలోని ఆమిద్యాల, రాకెట్ల గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలను తనిఖీచేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. రైతులు పంట నమోదు చేసుకున్న వెంటనే ఈకేవైసీ పూర్తీ చేసుకుంటే తగిన ఫలితాలు పొందుతారన్నారు. ప్రభుత్వం 80శాతం రాయితీతో అందిస్తున్న ప్రత్నామ్నాయ పంటల విత్తనాలను పంపిణీ చేస్తూనే ఈ-పంట నమోదు, ఈకేవైసీ పూర్తీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్కే సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## యువతి మిస్సింగ్పై కేసు నమోదు


మిస్సింగ్ అయిన యువతి

గోరంట్ల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని కరావులపల్లితాండాకు చెందిన శశికళాబాయి (21) అనే యువతి ఈ నెల 10వతేదీ నుండి కనిపించడంలేదని తండ్రి శంకర్నాయక్ గురువారం గోరంట్ల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసినట్లు సిఐ శేఖర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. శశికళబాయి ఇదే మండలంలోని బూదిలి గ్రామం వద్ద గల కియా అనుబంధ సంస్థ శాండిల్ ఇండస్ట్రియల్ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగిగా విధులు నిర్వహించేదని ఈ నెల 10వతేదీ ఉదయం ఇంటి నుండి ఉద్యోగరీత్యా వెళ్లిందని అయితే నేటి వరకు ఇంటికి రాలేదని తండ్రి శంకర్నాయక్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సంఘటనపై గోరంట్ల పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని విచారణ ప్రారంభించారు.

## నేడు అమరాపురంలో పర్యటించనున్న ఎమ్మెల్యే, మాజీ ఎంఎల్సి

అమరాపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

అమరాపురంలో శుక్రవారం ఎమ్మెల్యే ఎంఎస్రాజు, మాజీఎంఎల్సి గుండుమలతిప్పేస్వామి పర్యటించనున్నట్లు తేదేపా మండల కన్వీనర్ గణేష్, ఎస్సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్ తెలిపారు. అమరాపురం పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో వున్న ఎన్టిఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ప్రారంభోత్సవం, అంబేద్కర్ బాలికల గురుకులపాఠశాలలో తాగునీటి బోర్ ప్రారంభం, వరసిద్ధి వినాయకుని హిందూ మహా గణపతి పూజల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాల్లో తేదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## సీతారాం ఏచూరి మృతి దేశానికి తీరనిలోటు

### - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

నమ్మిన సిద్ధాంతాల కోసం జీవిత కాలం ప్రజల సమస్యలకోసం, దేశ సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి, కమ్యునిష్టు యోధుడు సీతారం ఏచూరి మమృతి దేశానికి తీరనిలోటని పుట్టపర్తి శాసన సభ్యులు పల్లె సింధూరరెడ్డి, మాజీమంత్రి పల్లెరఘునాథ్రెడ్డిలు పేర్కొన్నారు. ఈమేరకు గురువారం వారు ఓప్రకటన విడుదలచేశారు. సుదీర్ఘ కాలం ప్రజల కోసం పోరాటం సాగించిన మహా వ్యక్తి ఏచూరి మరణం పట్ల వారు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. సీతారాం ఏచూరి సుదీర్ఘకాలం పాటు ప్రజల సమస్యల కోసం, దేశ సమగ్రతకు పాటుపడినవ్యక్తి అని, అలాంటి వ్యక్తి మరణం జీర్ణించుకోలేనిదన్నారు. ఆయన విద్యార్థి దశనుండి అంచలంచెలుగా ఎదుగుతూ, దేశంలో ఒకగొప్ప నాయకుడిగా ఎదిగారని, ఎంతో నీతి, నిజాయితీతో ప్రజల కోసం పరితపించారన్నారు. ప్రజా సమస్యలపై పాలకులను గట్టిగా నిలదీయడమేకాక అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని, జాతీయస్థాయిలో కమ్యునిష్టునాయకుడిగా దేశానికి ప్రజలకు ఏచూరి అందించిన సేవలను వారు కొనియాడారు. ఏచూరి మృతికి ప్రగాఢ సంతాపం ప్రకటిస్తూ, ఆయనకుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

## వరదబాధితులకు విరాళాల సేకరణ

గుంతకలు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త


విరాళాలు సేకరిస్తున్న సిపిఐ నాయకులు

విజయవాడ వరదబాధితుల కోసం సిపిఐ ఆధ్వర్యంలో గురువారం విరాళాలు సేకరించారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి వరదబాధితుల కోసం తమవంతు సహాయ సహకారాలు అందించాలని నాయకులు పిలుపునిచ్చారు. సేకరించిన విరాళాలను ముఖ్యమంత్రి సహాయ నిధికి అందచేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు గోవిందు, నియోజకరవర్గం సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, మండల కార్యదర్శి రాము రాయల్, సహాయకార్యదర్శి రామాంజినేయులుయాదవ్, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గం అధ్యక్షులు వినోద్కుమార్, నాయకులు రోహిత్, పాల్గొన్నారు.

## కొంగనపల్లిలో పౌష్టికాహార మాసోత్సవాలు

గుంతకల్లు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త


పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండలంలోని కొంగనపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్లలో గ్రామ సర్పంచు లక్ష్మిదేవి ఆధ్వర్యంలో గురువారం పౌష్టికాహార మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లిమెంటరీ ఫీడింగ్లో ఆహారవైవిద్యంపై అవగాహన కల్పించారు. అలాగే అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే బాలసంజీవని ఆహారాన్ని ఎలా వాడాలి, ఎలా నిల్వ చేసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పుష్పావతి, అంగన్వాడిటీచర్ పద్మావతి, ఆశావర్కర్ మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి

గుంతకల్లు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త


సింగంశెట్టి విశ్వనాథ్

ఈ నెల 14న ఉదయం 10 గంటలకు గుత్తి పట్టణంలోని స్పందన ఫంక్షన్హాల్లో నిర్వహించనున్న బిజెపి సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని సభ్యత్వ అభియాన్ జిల్లా ఇన్చార్జ్ సింగంశెట్టి విశ్వనాథ్ పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన సభ్యత్వ నమోదు అభియాన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర సంఘటన కార్యదర్శి జి.మధుకర్, సంఘటన మంత్రి, రాయలసీమ సభ్యత్వనమోదు ఇన్చార్జ్ సావిత్రి హాజరై అభియాన్ గురించి మార్గదర్శనం చేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మండల ప్రెస్క్లబ్ కమిటీ ఏకగ్రీవం

లేపాక్షి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త


లేపాక్షి ప్రెస్క్లబ్ నూతన కమిటీ

మండల కేంద్రమైన లేపాక్షిలోని టూరిజం గెస్ట్హౌస్లో లేపాక్షి మండల నూతన కమిటీని గురువారం జర్నలిస్టులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్బంగా మండల జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. మండల ప్రెస్క్లబ్ అధ్యక్షునిగా బిఎం ఆనంద్, కార్యదర్శిగా కె.అశోక్, కోశాధికారిగా కట్టా శశాంక్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్బంగా నూతనంగా ఎంపికైన ప్రెస్క్లబ్కమిటీ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి మాట్లాడుతూ మండలంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అందరి సహకారంతో కృషి చేస్తామన్నారు. జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికివారధి లాంటివారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అభ్యున్నతికి సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టులు సుబ్బరాయుడు, గోవర్ధన్, శివ, నాగభూషణం, సందీప్, నాగేంద్ర, నవీన్, ప్రకాష్, నటేష్, లేపాక్షి మండల జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

లేపాక్షి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త


ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కొండూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషగిరిబాబును పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గురువారం ఘనంగా సత్కరించారు. సెప్టెంబర్ 5న ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన శేషగిరిబాబు, ప్రసాద్లు 30 ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేయడం జరిగిందని పలువురు కొనియాడారు. ఇప్పటికే పలు సందర్బాల్లో వారు ఉత్తమ ఉపాధ్యాయులుగా వన్నె తేవడం జరిగిందన్నారు. ఈ సందర్బంగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు గోపి, ఉపాధ్యాయులు అనిల్, అశోక్, జగదీష్, శ్రీనివాసరావు, శంకర్, వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.




## కర్ణాటక సిఎం పైన ప్రాసిక్యూషన్ కేసు తీర్పును రిజర్వు చేసిన హైకోర్ట్

### - ప్రాసిక్యూషన్‌కు స్టే కొనసాగింపు

**బెంగళూరు,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త ప్రతినిధి**

మైసూరు నగరాభివృద్ధి ప్రాధికార జరిపిన నివేశనాల అక్రమ పంపిణీ పట్ల సిఎంపైన విచారణ జరపాలని గవర్నర్ చేసిన ఆదేశాలను ప్రశ్నిస్తూ సిఎం హైకోర్టుకు పెట్టుకున్న అర్జీపైన గురువారం రాష్ట్ర హైకోర్టులో సుదీర్ఘమైన విచారణ వాదోపవాదాలు జరిగాయి.సిఎం తరపున ప్రముఖ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదించారు.గవర్నర్ తరపున భారత సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహ్తా వాదించారు.రెండు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి జస్టీస్ ఎం.నాగప్రసన్న ధర్మాసనం తీర్పును రిజర్వు చేస్తూ ఆదేశించింది.ముడా అక్రమాల్లో సిద్దరామయ్య పాత్ర లేనేలేదని కర్ణాటక సర్కారు తరపున అడ్వొకేట్ జనరల్ శశికిరణ్ శెట్టి వాదించారు.సర్కారు నాయకుడిగా సిద్దరామయ్య ఎలాంటి తప్పు చేయలేదని అధికార దుర్వినియోగం జరగనేలేదని వాదించారు. ముఖ్యమంత్రి లాంటి ఉన్నతస్థాయి వ్యక్తులపైన ఆరోపణలు వచ్చినపుడు వాటిని ప్రాథమికంగా దర్యాప్తు చేసిన తరువాతనే గవర్నర్ విచారణకు ఆదేశించాల్సి ఉంటే సిద్దరామయ్య విషయంలో కర్ణాటక గవర్నర్ వాడుకలో ఉన్న అన్ని చట్టసభల సంప్రదాయాలను పక్కనపెట్టి ఏకపక్షంగా ప్రాసిక్యూషన్‌కు ఆదేశించటం చట్ట విరుద్దమని వాదించారు.167ఎ సెక్షన్ ప్రకారం సిఎంపై ఆరోపణల గురించి తనిఖీ అధికారి నుంచి ఎలాంటి నివేదిక పొందకుండానే గవర్నర్ గెహ్లాట్ అమల్లో ఉన్న అన్ని నిబంధనలను ఉల్లఘించారని న్యాయవాదులు జడ్జీ దృష్టికి తెచ్చారు.కాగా తుషార్‌మెహ్తా కూడా గవర్నర్ చర్యలను సమర్ధించుకుంటూ వాదనలు జరిపారు. అందరి వాదనలు విన్న న్యాయమూర్తి సిఎంపై ప్రాసిక్యూషన్ కేసులో తీర్పును రిజర్వు చేశారు.

## మంగళూరులో పాత ఇంటిను తొలగిస్తున్న ఇద్దరు వ్యక్తులపైన కూలిన కాంక్రీట్‌గోడ ఇద్దరుమృతి

**మంగళూరు,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త ప్రతినిధి**



కాంక్రీట్ గోడకూలి ఇద్దరు మృతి

మంగళూరు నగరంలో గురు వారం ఉదయం ఒక పాత ఇంటిని డిమాలిష్ చేసే సమయంలో ఇంటి కాంక్రీట్‌గోడ కూలి ఇద్దరు దుర్మ రణం చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మంగళూరు నగరంలోని సిజె కామత్ రోడ్డులో జత్తణ్ణ అనే వ్యక్తి పాత ఇంటిని డిమాలిష్ చేసే సమయంలో కాంక్రీట్ గోడ అదుపు తప్పి జత్తణ్ణ మరియు ఎడ్విన్ అనే వ్యక్తులపైన పడిపోవటంతో సదరు ఇద్దరు స్థలంలోనే మృతి చెందారు. ఈమేరకు కద్రి పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది.

## అప్పులబాధతో రైతు ఆత్మహత్య

**కల్బుర్గి,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త ప్రతినిధి**

కల్బుర్గి జిల్లాలో గురువారం అప్పుల బాధకు ఒక రైతు విషం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కల్బుర్గి జిల్లా చించోళి తాలూకాలోని ఇరగపల్లి గ్రామంలో చంద్రప్ప (47) అనే రైతు పొలం కోసం లక్షలాది రూపాయల అప్పు చేశాడు. పంటలు చేతికిరాక నష్టం అనుభవించిన సదరు రైతు ఇవాళ ఉదయం తన పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.ఈమేరకు చించోళి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది.

## వినాయకుడి నిమజ్జనం ఊరేగింపులో గొడవలు

### -నాగమంగల పట్టణంలో 144 సెక్షన్ నిషేధ ఆజ్ఞలు

**నాగమంగల ( మండ్యజిల్లా ),సెప్టెంబర్ 12,ప్రభాతవార్త ప్రతినిధి**

మండ్య జిల్లా నాగమంగల పట్టణంలో బుధవారం రాత్రి బదరికొప్పలుప్రాంతంలో వినాయకుడి నిమజ్జనం ఊరేగింపు సమయంలో సంభవించిన రెండు సముదాయాల గొడవల్లో పాల్గోన్న 53మందిని పోలీసులు అరెస్టు చేశారు.బదిరికొప్పలు ప్రాంతంలో వినాయకుడి నిమజ్జనం ఊరేగింపు ఒక సముదాయపు ప్రార్ధనా మందిరం రోడ్డు గుండా వెళుతుండగా కొందరు యువకులు అక్కడ గలాటా చేయవద్దని చెబుతున్నా కూడా రెండువర్గాల యువకులు మాటకుమాట పెరిగి ఘర్షణకు దారితీసింది.ఈ ఘటనను ఆసరా చేసుకుని కొందరు రౌడీలు పట్టణంలో గొడవలు సృష్టించేందుకు ప్రయత్నించి అంగళ్లకు నిప్పు వాహనాలకు నిప్పు పెట్టి పలు అంగళ్లను ధ్వంసం చేశారు.దీంతో కొద్దిసేపట్లో ఇది భీకరమైన మతఘర్షణ గా రూపుదిద్దుకుంది. పట్టణంలో శాంతిభద్రతలను కాపాడేందుకు జిల్లా ఎస్పీ ఇతరచోట్ల నుంచి అదనపు పోలీసు బలగాలను రప్పించారు.పట్టణంలో 144సెక్షన్ నిషేధ ఉత్తర్వులను జారీ చేశారు. ఇవాళ నాగమంగల పట్టణంలోని అన్ని స్కూళ్లు కాలేజీలకు శలవును ప్రకటించారు.గొడవల్లో పాల్గోన్న రెండు సముదాయాలకు చెందిన 53మందిని పోలీసులు అరెస్టు చేశారు.ప్రస్తుతంఅక్కడ పరిస్థితి అదుపులో ఉందని హోంశాఖ మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర చెప్పారు.

## తుమకూరు జిల్లాలో వినాయకుడి నిమజ్జనం గొడవలు ఒక యువకుడికి కత్తిపోట్లు

**తుమకూరు,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త ప్రతినిధి**

తుమకూరు జిల్లా అంతరసన హళ్లి గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన గణేశుడి నిమజ్జనం కార్యక్రమంలో కొందరు యువకులు కుమార్ అనే మరో యువకుడిపైన కత్తితో దాడిచేసి గాయపరచారు. గణేశుడి నిమజ్జనం కార్యక్రమంలో గొడవ చేయకూడదని యువకుడు చెప్పటమే ఇతరులను రెచ్చగొట్టింది.దీంతో ముగ్గురు దుండగులు కుమార్‌పైన కత్తితో దాడిచేసి తీవ్రంగా గాయపరచారు.సంఘటన జరిగిన స్థలానికి పోలీసులు హాజరై పరిశీలించారు.

## మైసూరుజిల్లాలో కలుషితమైన నీరు తాగి వృద్దుడు మృతి

**హాసన్,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త ప్రతినిధి**

మైసూరు జిల్లాలోని సాలిగ్రామ పరిధిలో బెట్టహళ్లి గ్రామంలో గురువారం పంచాయతీ పంపుల నుంచి సరఫరా అయిన తాగునీటిని సేవించి 15మంది అస్వస్తులు కాగా వీరిలో పలువురిని చికిత్సకోసం ఆసుపత్రిలో చేర్చారు. కలుషితమైన నీటిని సేవించిన ఒక వృద్దుడు వాంతులకు గురై అనారోగ్యంతో మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు బెట్టహళ్లి గ్రామంలో కలుషితమైన నీటివలన గోవిందేగౌడ అనే వృద్దుడు వాంతులతో మృతి చెందాడు.ఆరోగ్యశాఖ అధికారులు గ్రామంలో పర్యటించి తాగునీటి శాంపిళ్లను సేకరించారు.

## బెంగళూరు నగరంలో వానలకు పాడైపోయిన 497కిలోమీటర్ల రోడ్లకు నవంబర్‌లో తారువేయిస్తాం - సిద్దరామయ్య

**బెంగళూరు,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త ప్రతినిధి**



సిఎం సిటీ రౌండ్స్.

బెంగళూరు నగరంలో వానలకు పాడైపోయిన 497 కిలోమీటర్ల రహదారులకు వచ్చే నవంబర్ నెలలో డాంబరు వేయిస్తామని ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రకటించారు. ఆయన గురువారం మధ్యాహ్నం బెంగళూరు సిటీ రౌండ్స్ వేశారు. వివిధ వార్డుల్లో కొనసాగుతున్న రోడ్ల గుంతల పూడ్చే పనులను వీక్షించారు. నగరంలో గెయిల్ గ్యాసు లైన్లు,జలమండలి పైపులు, టెలీఫోను కేబుళ్ల అమర్చటాలు కోసం జరిపిన తవ్వకాల వలన పలుచోట్ల రోడ్లు కుంగిపోయి సమస్యలు ఎదురయ్యాయి. వీటికి తోడు పలుచోట్ల విద్యుత్తు లైన్లకోసం రోడ్ల తవ్వకాలు జరుపుతుండటం వలన పలుచోట్ల భూమి కుంగిపోయి వానకాలంలో గుంతలు పడుతున్నాయి.వీటిని తక్షణం మరమత్తులు చేసి గుంతలు పూడ్చేందుకు బిబిఎంపి చురుగ్గా కదిలి పనిచేస్తోందని చెప్పారు.బెంగళూరులో 12867కిలోమీటర్ల రహదారులు ఉన్నాయి.వీటిలో 1344కిలోమీటర్ల ఆర్టియల్ సబ్ఆర్టియల్ రహదారులు ఉన్నాయి.వీటికి పడిన గుంతలను ప్రాధాన్యత ఆధారంగా గుంతలు పూడ్చుతున్నారు.వానలు తగ్గుముఖం పట్టిన వెంటనే సుమారు 500కిలోమీటర్ల రోడ్లకు కొత్తగా తారు వేయిస్తామని ప్రకటించారు.ఇందుకోసం సర్కారు 659కోట్ల రూపాయలను వ్యయం చేయనుంది.వార్డుల్లో గుంతలు పూడ్చటానికి తలా ఒక్కో వార్డుకు 15లక్షల రూపాయల సాయం అందిస్తామని చెప్పారు. మహానగరపాలికె బ్యాచ్‌మిక్సర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది.దీనివలన త్వరగా గుంతలు పూడ్చేందుకు సహాయపడుతుందని చెప్పారు.సిఎం వెంట పాలికె కమిషనర్ తుషార్ గిరినాథ్ తదితర ఉన్నతాధికారులు పాల్గోన్నారు.

## సిపిఎం నాయకుడు సీతారాం ఏచూరి మృతికి సిఎం సంతాపం

**బెంగళూరు, సెప్టెంబర్ 12,ప్రభాతవార్త ప్రతినిధి**

సిపిఎం ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల కర్ణాటక సిఎం సిద్దరామయ్య గురువారం సంతాపం వెలిబుచ్చారు.గతంలో మన్మోహన్‌సింగ్ నాయకత్వంలో యుపిఎ సర్కారు ఏర్పాటులో ఏచూరి చాలా సేవలుఅందించారని గుర్తుచేసుకున్నారు. ఆనాడు యుపిఎ సర్కారు కామన్‌మినిమం ప్రోగ్రామ్‌ను రూపొందించటంలోను ఏచూరి పాత్ర ఉందన్నారు.నా సర్కారు రెండోసారి అధికారంలో వచ్చాక నేను సిఎంగా ప్రమాణం స్వీకరించే కార్యక్రమంలోను ఏచూరి పాల్గోన్నారు.దేశంలో కాంగ్రెస్‌పార్టీ నాయకత్వంలో ఇండియా కూటమిను ఏర్పాటు చేయటంలోను సీతారాం ఏచూరి పాత్ర ఉందని గుర్తు చేసుకున్నారు.ప్రజాస్వామ్యవాది, ప్రగతిశీలవాది సీతారాం ఏచూరి మృతి దేశానికి తీరని నష్టం అని సిఎం తన సంతాప సందేశంలో తెలిపారు.

## బిఎంటిసిలో కొత్తగా 840 బస్సులు ప్రవేశపెడతాం - సిఎం




**బెంగళూరు,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త ప్రతినిధి**

బెంగళూరు నగరంలో ఈఏడాది ప్రయాణీకుల సౌకర్యం కోసం మరో 840 కొత్త బస్సులను ప్రవేశపెడతామని ముఖ్యమంత్రి సిద్దరామయ్య చెప్పారు.ఆయన గురువారం బెంగళూరు విధానసౌధ వద్ద బిఎంటిసి ఏర్పాటుచేసిన నూతన 100బస్సుల సేవలను సిఎం ప్రారంభించారు. నగరంలో బిఎంటిసి బస్సుల ద్వారా నితనయం లక్షలాది మంది ప్రయాణీస్తున్న కూడా ఇంకా నగర ప్రజల కోసం కొత్తకొత్త బస్సులను సర్కారు కొనుగోలు చేసి నగరానికి కేటాయిస్తుందని తెలిపారు.శక్తి పథకంలో కర్ణాటకలో కోట్లాదిమంది మహిళలు ఉచితంగా ప్రయాణించి కోట్ల రూపాయలను ఆదా చేశారని తెలిపారు.ఇలా ఆదా చేసిన సొమ్ము మరియు అయిదు గ్యారంటీ పథకాల వలన కన్నడిగులు 4.5కోట్ల మందికి నెలకు 5వేల రూపాయల వంతున సర్కారు సాయం అందుతోందని చెప్పారు. ఈఏడాది బిఎంటిసి 840కొత్త బస్సులు నగరరోడ్లపైకి వస్తాయన్నారు. రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి గత 17నెలల్లో నాలుగుసార్లు రోడ్డు రవాణాసంస్థ బిఎంటిసిలకు కొత్త బస్సులు కొనుగోలు చేసి ప్రయాణీకులకు సౌకర్యాలు పెంచారని సిఎం చెప్పారు.సభలో రవాణాశాఖ దేవాదాయశాఖ మంత్రి రామలింగారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## ఆటో బోల్తాపడి యువకుడి మృతి

### -మృతుడిది పామిడి మండలం పాల్యం తండా

**ఉరవకొండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో కార్తీక్ నాయక్‌ను పరీక్షిస్తున్న వైద్యులు. ఇన్‌సెట్‌లో మృతుడు కార్తీక్ నాయక్ (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలోని వజ్రకరూరు మండలం రాగులపాడువద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో బోల్తాపడి పామిడి మండలం పాల్యం తండాకు చెందిన యువకుడు కార్తీక్ నాయక్ (22) మృతి చెందాడు. పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...శుక్రవారం గ్రామంలో జరిగే వినాయక నిమజ్జన కార్యక్రమం సందర్భంగా అన్నదానం కోసం నిత్యవసర సరుకులను కొనగోలు చేయడానికిగాను తన సొంత ఆటోలో స్నేహితులతో కలిసి ఉరవకొండకు వచ్చి సరుకులు తీసుకొని తిరిగి గ్రామానికి వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. తీవ్రంగా గాయపడిన అతన్ని 108లో ఉరవకొండ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ప్రమాదంలో అతనితోపాటు ఆటోలో ఉన్న మరో ఇద్దరు స్వల్పంగా గాయపడగా వారికి చికిత్స అందిస్తున్నారు. మృతుడికి తల్లిదండ్రులు బాలునాయక్, కమలమ్మ ఉన్నారు. 10వ తరగతి వరకు చదువుకున్న కార్తీక్‌నాయక్ ఆటో తీసుకొని దాన్ని నడుపుతూ కుటుంబానికి చేదోడుగా ఉంటున్నాడని సమాచారం. వజ్రకరూరు పోలీసులు కేసు నమోదు చేసి ఘటన దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి శుక్రవారం పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.

## ఉత్కంఠ భరితంగా శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

**ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



మ్యాచ్ ముగిసిన అనంతరం గెలుపొందిన క్రీడాకారులు

పట్టణంలోని ఆర్డిటి మైదానంలో ఎనిమిదవ రోజు కూడా శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ పోటీలు త్కుంఠభరితంగా కొనసాగాయి. మొదటి మ్యాచ్ గొట్లూర్ టీంకి సంపేట్ల టీం మధ్య జరిగిన మ్యాచ్‌లో దంపెట్ల టీం మీద గొట్లూర్ టీం 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. రెండవ మ్యాచ్ మేడపురం కింగ్స్ టీంకి రొద్దం టీంకి మధ్య జరిగిన మ్యాచ్‌లో రొద్దం టీం మీద మేడపురం కింగ్స్ టీం 62 పరుగులు తేడాతో గెలుపొందింది. మూడవ మ్యాచ్ మేడాపురం కింగ్స్ టీంకి గొట్లూర్ టీం మ ధ్య జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో గొట్లూర్ టీం మీద మేడపురం కింగ్స్ టీం 6 పరుగుల తేడాతో గెలుపొందింది. నాలుగవ మ్యాచ్ ఫాయాజ్ టీంకి ఎంజి వారియర్స్ టీంకి మధ్య జరిగిన మ్యాచ్‌లో ఎంజి వారియర్స్ టీం మీద ఫయాజ్ టీం 28 పరుగుల తేడాతో గెలుపొందింది. ఐదవ మ్యాచ్ ఫాయాజ్ టీంకి స్టార్ 11 టీంకి మధ్య జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఫయాజ్ టీం మీద స్టార్ 11 టీం 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ 5 మ్యాచ్‌ల్లో తమ ప్రతిభను చూపిన గొట్లూరు టీం వీరు జెఆర్, మేడాపురం కింగ్స్ టీం ఎం.సమర, నరేష్, ఫాయాజ్ టీం హుస్సేన్, స్టార్ 11 టీం బాబ్జన్ అనే ఐదు ఆటగాళ్లకు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ ఇన్‌చార్జ్ హరిష్, మంత్రి పిఏ మల్లికార్జున, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం భుజించాలి

**ఉరవకొండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ తేజస్వి

రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలంటే నిత్యం పౌష్టికాహారం భుజించాలని డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్‌వలి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎద్దామ్మ వతి అన్నారు. వజ్రకరూరు పీహెచ్‌సీలో గురువారం పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఆహారంలో ప్రొటీన్లు, విటమీన్లు, కార్మోహైడ్రేట్స్‌తో కూడిన ఆకుకూరలు, పండ్లు, గుడ్లు, మాంసకృతులు ఉండేలా చూసుకోవాలన్నారు. ఆడ, మగ ఇద్దరూ సమానమేనని గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరిత్యా నేరమని పీసీపీఎన్‌డీటీ చట్టం గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గురుప్రసాద్, హెల్త్ సూపర్‌వైజర్లు నాగశంకర్, సుశీలమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, మహిళా పోలీస్ పార్వతి, ఎంఎల్‌హెచ్‌ఓలు సుదమాధురి, నిర్మల ఏఎన్ఎం వరలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి.ఆర్అంబేద్కర్ అవార్డుకు బెంజిమన్, భారత సేవా రత్న అవార్డుకు మల్లికార్జున ఎంపిక

### - 14న జక్కూరులో అవార్డులు ప్రధానం చేయనున్న సోమలరాజు ఫౌండేషన్

**ఉరవకొండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అవార్డుకు ఎంపికైన బెంజిమన్



భారత సేవారత్న అవార్డుకు ఎంపికైన మల్లికార్జున

వజ్రకరూరు మండలానికి చెందిన సామాజిక కార్యకర్త, ఎంఆర్‌పీఎస్ సీనియర్ నాయకుడు బెంజిమన్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అవార్డుకు, జేవీవీ జిల్లా కార్యదర్శి, స్వచ్ఛంధ సేవకుడు మల్లికార్జున భారత సేవా రత్న అవార్డుకు ఎంపికయ్యారు. గడిచిన సంవత్సరాలుగా సమాజానికి వారు చేసిన సేవలను గుర్తించిన బెంగళూరులోని సోమలరాజు ఫౌండేషన్ ఈ మేరకు ఇరువురిని అవార్డులకు ఎంపిక చేసింది. ఈనెల 14న బెంగళూరు సమీపంలోని ఎలహంకవద్ద జక్కూరు అంబేద్కర్ సముదాయ భవనంలో జరిగే ఫౌండేషన్ 12వ వార్షికోత్సవ వేడుకల్లో ఇరువురికి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివరాజు ఇరువురికి అవార్డులను ప్రధానం చేయనున్నారు. బెంజిమన్ కులవివక్ష నిర్మూలనకు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని తదితర ఉద్యమాల్లో పాల్గొనగా, మల్లికార్జున 18 సార్లు రక్తదానం చేసి, ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకుడిగా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతోపాటు వివిధ ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా అవార్డు గ్రహితలు సోమలరాజు ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివరాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దళితులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు నిలువరించండి

### - జిల్లా ఎస్పీ పి.జగదీష్‌కు విన్నవించిన ఎంఆర్‌పీఎస్, బీసీ సంఘం నాయకులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



జిల్లా నూతన ఎస్పీ పి.జగదీష్‌ను సన్మానిస్తున్న ఎంఆర్‌పీఎస్, బీసీ సంఘం నాయకులు

జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను నిలువరించాలని ఎంఆర్‌పీఎస్, బీసీ సంఘం నాయకులు జిల్లా నూతన ఎస్పీ పి.జగదీష్‌కు విన్నవించారు. జిల్లా కేంద్రం అనంతపురంలో జిల్లా ఎస్పీను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎస్సీలపై దాడులను నియంత్రించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకంటామని ఎస్పీ భరోసా ఇచ్చారని ఆయా సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు అక్కులప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు వన్నూరుస్వామి, బీసీ సంఘం నాయకులు మరుట్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్తనుండి సంపదా తయారీ కేంద్రాలను పునరుద్దరించండి



సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడీఓ

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 12 ప్రభాతవార,**

మండల కేంద్రం లోని ఎంపిడీఓ కార్యాలయంలో గురువారం ఎంపిడీఓ దాసా నాయక్, ఈఓపి ఆర్‌డి వెంకటనా యుడు మండల వ్యాప్తంగావున్న పంఛాయితీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు సమావేశంలో స్వభావ్ స్వచ్చత-సంస్కార్ స్వచ్చత కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి మాట్లాడుతూ గ్రామాలలోని చెత్తనుండి సంపద తయారీకేంద్రాలను పునరుద్దరించి గ్రామాలలో చెత్తను తొలగించే కార్యక్రమంను ప్రతిరోజు క్లాప్‌మిత్రలతో చేయించాలని అన్నారు.క్లాప్‌మిత్రలు లేనిచోట నియమించుకొని చెత్త సేకరించే వాహనాలను రిపేరీలోవుంటే చేయించుకొని క్లాప్‌మిత్రలకు సేప్టీ పరికరాలను అందించాలని సూచించారు.గ్రామాలలో అపరిశుబ్రతగావుంటే అధికారులపై చర్యలు తీసుకొంటామని అన్నారు.

## నీలిటీకాలు వేసిన పశువైద్యాధికారి డాక్టర్ రమేష్



టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి

**బెలుగుప్ప, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

మండల పరిధిలోని శ్రీరంగపురం, గుండ్లపల్లి, నర్సాపురం, యలగల వంక గ్రామాల్లో గొర్రెలకు, మేకలకు 250 జీవులకు నీలి టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి తెలిపారు. అందులోభాగంగా గుండ్లపల్లిగ్రామంలో ఈసుకు పోయినగొర్రెలకు మరల టీకాలను వేసి గర్భం ధరించడానికి టీకాలు వేశారు. నర్సాపురం గ్రామంలో గేదెలకు టీకాలు వేసి వ్యాధి నిర్ధారణ కోసం కళ్యాణ దుర్గం పశువైద్య శాలలో పరీక్షలు నిర్వహిస్తామని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్‌లో విజేతలు వీరే

**అగళి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



విజేతలు వరే..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ క్రీడాపోటీల్లో భాగంగా ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు పిడి నారాయణస్వామి తెలిపారు. స్థానిక ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి క్రీడాపోటీల్లో 20 మంది బాల బాలికలు, తాలూకా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ట్లు తెలిపారు. అండర్-14 విభాగంలో 400 మీటర్లలో సెకండ్, షాట్‌పుట్ లో మొదటి స్థానం, 1, 2 స్థానాల్లో కోకో, రెండు స్థానాల్లో బ్యాడ్మింటన్, వాలీబాల్‌లో రెండు, అండర్-17 విభాగంలో మొదటి స్థానం 12 మంది వాలీబాల్ పోటీల్లో ఎంపికవగా, ఇద్దరు కోకోలో, ఇద్దరు కబడ్డీల్లో, బ్యాడ్మింటన్1, లాంగ్ జంప్‌లో 1, 2, యోగాలో ఒక్కరు ఎంపికయ్యారు. పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చడం పట్ల ప్రిన్సిపాల్ జాఫర్, ఉపాధ్యాయులు చంద్రబాబు, పిడి నారాయణస్వామి హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా బొజ్జగణపయ్య నిమజ్జనం

**అగళి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



గణపతిని నిమజ్జనానికి తీసుకెళ్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అగళితోపాటు నర్సాంబాది గ్రామంలో బొజ్జ గణపయ్య నిమజ్జనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణపయ్యలను రంగురంగు పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. నిమజ్జనం సందర్భంగా పుర వీధుల్లో వినాయకున్ని ఊరేగించారు. యువత గణపతిపై పాటలు పాడుతూ.. నృత్యం చేశారు. గణపతి ఊరేగింపు సందర్భంగా భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని హారతులను స్వీకరించారు. మంగళహారతి, నిమజ్జం అనంతరం ప్రసాదాన్ని భక్త మండలి వారు వినియోగం చేశారు.

## వరద నష్టం అంచనాలను కలెక్టర్‌కు నివేదికలను అందజేస్తాం..

**ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

ఇటీవల విజయవాడ ప్రాంతంలో తీవ్రమైన వరదలు రావడం, వేలాది మంది ప్రజలు తమ ఆస్తులను నష్టపోవడం, కట్టుబట్టలతో బయటపడటం, అన్నమోరామచంద్ర అంటూ ఆకలిదాహాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రభుత్వం శ్రీ సత్యసాయి జిల్లాలోని కొంత మంది ఉన్నతాధికారులను విజయవాడలోని గొల్లపూడి ప్రాంతంలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి నివేదికలు పంపాలన్న ఆదేశాలమేరకు ధర్మవరంఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి తోపాటు పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, కదిరి ఆర్డిఓ వంశీకృష్ణ, డిఆర్‌డిఏ పిడి నర్సయ్య, డిఎల్‌డిఓశివారెడ్డి, జడ్పి సీఈఓ లలిత భాయితోపాటు మరికొంత మంది ఈ నెల 8వ తేది నుంచి గొల్లపూడి ప్రాంతంలో జరిగిన నష్టాలను అంచనావేస్తూ విధులను నిర్వర్తిస్తున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తాము వెళ్లిన చోట తీవ్రమైన నష్టం వాటిల్లిందని, వాటి వివరాలను మరికొన్ని రోజులపాటు ఇక్కడే ఉండి అంచనా వేయడం జరుగుతుందని తెలిపారు. అక్కడ ఉన్న గృహాలు వ్యాపార సంస్థలు ఫుడ్ ప్యాకింగ్ గోడౌన్లు తదితర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. బాధితులందరిని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదుకోవడం మా బాధ్యత అని వారు స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు అంచనా నివేదికలను తయారు చేసి, చివరన దూరి పట్టికలను విజయవాడ కలెక్టరేట్ కార్యాలయానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. బాధితులతో స్వయంగా ఈ అధికారులు మాట్లాడి నష్టం యొక్క అంచనాను తెలుసుకొని నివేదికలు తయారు చేస్తుండటంపై అక్కడి ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేశారు.

